## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గోండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు మండల

నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :

9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 53 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00




## అల్పపీడన ప్రభావంతో

# మళ్లీ వర్షాలు

- రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక
- ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 25 :తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ,

2 లో



## దేశాభివృద్ధికి

# జాతీయ రహదారుల పాత్ర కీలకం

- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్టానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానంఅయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపైచర్చించానని,రాష్ట్రంలో రూ.550కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422కి.మి.రోడ్లనురాష్టానికిమంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ

2 లో

## కాంగ్రెస్ పాలనలో

# ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

### అంగన్‌వాడీ పట్ల కర్కశంగా ఉండటం కరెక్టు కాదు : హరీశ్‌రావు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 25 : అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అందరినీ నట్టేట ముంచుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉ

2 లో

## కొంపెల్లి వెంకట్‌గౌడ్ మృతి పట్ల

# కేసీఆర్ సంతాపం





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 25 : తెలంగాణ సామాజిక చారిత్రక సాహితీవేత్త, ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్ మరణం సాహితి లోకానికి ఎంతో తీరని లోటని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున ఆయన సంతాపం ప్రకటించారు. ప్రొఫెసర్ జయశంకర్ గారితో సంభాషణ, వొడువని ముచ్చట, పుస్తకం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన

2 లో

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం
- ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 : బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితు ల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజిక వర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ

2 లో

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

- నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్
- ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,సెప్టెంబర్25 : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక

2 లో

## ఐఏఎస్ స్మితాసబర్వాల్‌కు

# హైకోర్టులో ఊరట

- ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని ఆదేశం

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 25 : ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన ఘోష్ కమిషన్ నివేదికపై పలువురు ఇప్పటికే కోర్టు మెట్లు ఎక్కారు. ఈనేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ హైకోర్టును ఆశ్రయించగా ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం

2 లో

## మద్యం దుకాణాల

# కేటాయింపు షెడ్యూల్ ఖరారు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 25 : మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ

2 లో

# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

- సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత
- సిఎస్ రామకృష్ణారావు వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 25 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపికైన 563 మంది అభ్యర్థులకు అపాయింటెమంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా

2 లో

# స్వదేశీ వస్త్రాలనే వాడండి

## ఎంపీ లక్ష్మణ్

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, సెప్టెంబర్ 25 : దేశం అన్ని రంగాల్లో మరింతగా రాణించాలంటే స్వదేశీ వస్త్రాలనే ఉపయోగించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. దిన్ దయాళ్ ఉపాధ్యయ జయంతి సందర్భంగా లక్ష్మణ్ నివాళులర్పించారు. గురువారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. దిన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన సందేశాన్ని మోదీ సాకారం చేస్తున్నారని తెలిపారు. ప్రధాని జన్ ధన్ ఖాతాలు

2 లో

## స్థానిక సంస్థల ఎన్నికలంటే

# కాంగ్రెస్‌కు జంకు : రఘునందన్‌రావు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 25 :స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ జంకుతుందని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. 20నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసమర్థతను, అవినీతిని, కుటుంబ పాలనను ఎండగడుతామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏం చేస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. లక్ష కోట్లు కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించి పేద ప్రజలకు అందిస్తామని కాంగ్రెస్ చెప్పలేదా అని ప్రశ్నించారు. నేడు డబ్బులు లేవని సంక్షేమ పథకాలు ఇవ్వలేని దుస్థితికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేరిందని ఆరోపించారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో దోసుకున్న సొమ్ముతో

2 లో

## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని– ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు– ప్రాంతాలు జలమయ మయ్యాయి.

## మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

మొదటిపేజీ తరువాయి

తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు.ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్షపడినవారు,ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడసామాజిక వర్గానికి 15శాతం, ఎస్సీలకు 10,ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు.ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కులధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

## ఐఏఎస్ స్మితాసబర్వాల్‌కు హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి

తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఘోష్ కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దు.. స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. స్మితా సభర్వాల్ గత ప్రభుత్వ హయాంలో సీఎంవోలో అదనపు కార్యదర్శిగా పనిచేశారు. ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగా తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలివ్వాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తనను సాక్షిగా పిలిచిందని, అయితే తనపై ఆరోపణలు చేసే ముందు చట్టప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. విచారణ కమిషన్ చట్టం–1952లోని 8బీ, 8సీ సెక్షన్ల ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్న నిబంధనలను కమిషన్ అమలు చేయలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారిగా ఆ నిర్మాణ పురోగతిని సమీక్షించానని తెలిపారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి హోదాలో మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాలను కూడా సందర్శించినట్టుగా కమిషన్ నివేదికలో ఉన్నదని పేర్కొన్నారు. మేడిగడ్డ, అ న్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణానికి పరిపాలనా అనుమతి, ఆమోదాల మంజూరులో తన ప్రమేయం లేదని తెలిపారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షులను విచారించే అవకాశం కూడా కల్పించకపోవడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన పాత్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు లోబడి ఉన్నదని తెలిపారు. క్యాబినెట్ ఎదుట ఫైళ్లు ఉంచలేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని కమిషన్ పేరొనడం చెల్లదని తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటే తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. నివేదిక రద్దు చేయాలనని, తుది ఉత్తర్వులు వెలువరించే వరకు నివేదిక అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

మొదటిపేజీ తరువాయి

ద్యోగులకు గౌరవం లేదా? గుర్తింపు లేదా? ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా? ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుంది అని దుయ్యబట్టారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారు. వారి గౌరవాన్ని పెంచారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీచర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదు. మహాలక్ష్మి పేరిట మీరు అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారు.

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

మొదటిపేజీ తరువాయి

రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ– చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

మొదటిపేజీ తరువాయి

ఆహ్వానిస్తున్నట్టు– సి.ఎస్ తెలిపారు. ఎంపి–కై–న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు– పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు– చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ –టె–లి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ–కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

మొదటిపేజీ తరువాయి

ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉ ంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటారాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉ ంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది.

## కొంపెల్లి వెంకట్‌గౌడ్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం

మొదటిపేజీ తరువాయి

రాజకీయ భావజాలాన్ని వ్యాప్తిచేసిన ఉద్యమ రచయిత కొంపెల్లి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను రికార్డుచేసి వెలుగులోకి తెచ్చి, బీసీల రాజకీయ చైతన్యం కోసం పాటుపడిన ఘనత కొంపెల్లిదేనని.. వారితో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణవాదిగా, బహుజన వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ పలు రచనలు చేసిన వెంకట్ గౌడ్ అకాల మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. వారి మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## స్వదేశీ వస్త్రాలనే వాడండి

మొదటిపేజీ తరువాయి

తెరిపించి బ్యాంకులకు చేరువ చేశారని.. దిక్కు లేని వారికి మోదీ దిక్కయ్యారని చెప్పు కొచ్చారు. 4 కోట్ల మందికి ఆవాసం నిర్మించారన్నారు. మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు.. అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారని ఎంపీ పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకూడదని స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని పిలుపు ఇచ్చారన్నారు. అక్టోబర్ 2న చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి.. చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారతదేశాన్ని అభివృద్ధిలో 4వ స్థానానికి మోదీ తీసుకువచ్చారని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే వస్తువులపై జీఎస్టీ తగ్గించారని.. గొప్ప సంస్కరణ తీసుకువచ్చారని కొనియాడారు. అమెరికా లాంటి దేశాలు టారిఫ్ పేరిట ఇబ్బందులు పెడుతున్నా.. దేశంలో అనేక స్టార్టప్ సంస్థలు తీసుకువస్తున్నారని అన్నారు. సేవ పక్వడలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. 2047 వరకు దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే స్వదేశీ వస్త్రాలు ఉపయోగించాలని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలంటే కాంగ్రెస్‌కు జంకు : రఘునందన్‌రావు

మొదటిపేజీ తరువాయి

కొందరు ఆగడం లేదని మండిపడ్డారు ఎంపీ రఘునందన్ రావు. బీఆర్ఎస్ నేతలు మీడియాను మేనేజ్ చేసి నోటికి వచ్చింది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. గురువారం సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునందన్‌రావు మాట్లాడారు. వర్షాలు బాగా కురి శాయని.. ఒక దశలో వానలు ఆగాలని అన్నదాతలు కోరుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి, పర్యావరణం ప్రకోపిస్తోందని తెలిపారు. మనుషుల ప్రవర్తన మారి మంచి బుద్ధి ప్రసాదించాలని నవరాత్రుల సందర్భంగా కనక దుర్గమ్మను కోరుకున్నానని పేర్కొన్నారు. దేశంలో జాతీయ రహదారులు తప్పా మిగతా రహదారులపై కనీసం కారు వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు ఎంపీ రఘునందన్ రావు. నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతల మయంగా మారాయని వెల్లడించారు. దసరా సెలవులను ఉపాధ్యాయులు రద్దు చేసుకొని ఉద్యోగం చేయాలనే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఒత్తిడి చేస్తోందని ప్రశ్నించారు. దసరా సెలవుల కోసం ఊరు వెళ్లిన ఉపాధ్యాయులను ఉద్యోగం చేయాలని ఎందుకు అధికారులు కోరుతున్నారని నిలదీశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని.. ఇప్పటికీ కూడా అందుకు సంబంధించిన జీవో ఎందుకు పాస్ చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ జీవోపై ఎవరూ కోర్టుకి వెళ్తారో తెల్వని పరిస్థితిలో ఉద్యోగులను దసరా సెలవుల్లో కూడా పని చేయించడం సరికాదని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉద్యోగులతో ప్రభుత్వం పని చేయిస్తోందని.. ఈ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. తెలంగాణలో ఆడబిడ్డలకు ఎంతో ఇష్టమైన పెద్ద పండగ బతుకమ్మ, టీచర్లలో ఎక్కువ మంది మహిళలు ఉంటారని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు పనిచేసే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఆలోచనను మరోసారి పునరాలోచన చేయాలని రఘునందన్ రావు సూచించారు.

# ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజినీర్ రమేష్



హనుమకొండ, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) రమేష్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. కొడకండ్ల ప్రాంతంలోని ఒక పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించి బిల్లులు మంజూరు చేయాలంటే లంచం ఇవ్వాలని ఆయన బాధితుని నుంచి డిమాండ్ చేసినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే, బిల్లు మంజూరుకు రమేష్ మొత్తం రూ.18 వేలు లంచం అడిగినట్లు తెలుస్తోంది. అందులో ఇప్పటికే రూ.10 వేలు స్వీకరించగా, మిగతా రూ.8 వేలు తీసుకుంటున్న సమయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు (ఏసీబీ) అతన్ని పట్టుకున్నారు. రమేష్ ప్రస్తుతం జనగామ జిల్లా డీఈవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. అధికారుల సమాచారం ప్రకారం, రమేష్ గతంలోనే లంచం స్వీకరించినట్లు ధృవీకరణ లభించిందని, ఈరోజు జరిగిన సోదాల్లో అవినీతి చర్యలు సాక్ష్యాలతో బయట పడ్డాయని వెల్లడించారు. కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపడుతున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. ప్రజా నిధులను దుర్వినియోగం చేస్తూ లంచాలకు పాల్పడుతున్న అధికారులపై తమ చర్యలు కొనసాగుతాయని ఏసీబీ స్పష్టం చేసింది. హనుమకొండ జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటనతో అధికార వర్గాల్లో కలకలం రేగింది.






# పోలీస్ స్టేషన్ లో మహిళపై కానిస్టేబుల్, హోంగార్డు లైంగిక వేధింపులు సస్పెండ్

చిత్తూరు, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : చిత్తూరు జిల్లా పలమనేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఘాతుకర ఘటన చోటు చేసుకుంది. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఓ వివాహితను స్థానిక కానిస్టేబుల్ అత్యాచారం చేసి, హోంగార్డు లైంగికంగా వేధించినట్టు సమాచారం. పోలీసుల వివరాల ప్రకారం, స్థానిక మహిళ భర్తవారి వేధింపుల నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లింది. అప్పుడు హోంగార్డు ఆమె ఫిర్యాదు నంబర్ తీసుకుని, పలుమార్లు లైంగికంగా వేధించాడు. ఈ వేధింపులు తీవ్రతరమయ్యాక, మహిళ బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్‌లో ఉన్న కానిస్టేబుల్ సాయాన్ని కోరింది. అయితే, ఈ కానిస్టేబుల్ కూడా మహిళపై అత్యాచారం చేశాడు. ప్రమాదాన్ని తెలుసుకున్న మహిళ వెంటనే స్థానిక ఎస్పీని మొరపెట్టింది. ఘటనపై డీఎస్పీ డేగల ప్రభాకర్ స్పందిస్తూ, "సదరు కానిస్టేబుల్, హోంగార్డును సస్పెండ్ చేసి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నాం" అని తెలిపారు.



# రైతు పంటను తొలగించిన ఫారెస్ట్ అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : జిల్లా టేకులపల్లి మండల పరిధిలోని మురళిపాడు బీట్‌లో పత్తి పంటపై అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రాత్రికి రాత్రే ఫారెస్ట్ అధికారులు ఒక రైతు పొలంలో సాగు చేసిన పత్తి పంటను తొలగించడంతో స్థానికంగా కలకలం రేగింది. వివరాల్లోకి వెళ్తే... ఆళ్లపల్లి మండలం రాయపాడు గ్రామానికి చెందిన ఊకే నాగేశ్వరరావు తనకు ఉన్న ఒక ఎకరం భూమిలో పత్తి సాగు చేశాడు. అయితే ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకుని పత్తి మొక్కలను పీకేసి ధ్వంసం చేశారు. ఈ చర్యతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. నాగేశ్వరరావు మాట్లాడుతూ %-% "నా సొంత పట్టా భూమిలోనే పత్తి పంట వేసుకున్నాను. అయితే ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా వచ్చి పంటను పీకేయడం చాలా అన్యాయం. ఇది రైతు హక్కుల మీద నేరుగా దాడి చేసినట్టే" అని వేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో స్థానిక రైతుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. "మా కష్టార్జిత పంటను ఇలా ధ్వంసం చేస్తే మా పరిస్థితి ఏం అవుతుంది? అధికారులు కనీసం విచారణ చేయకుండా, రైతు భూమి ధృవీకరించకుండా పంటను తొలగించడం అప్రజాస్వామ్యం" అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు.

# రామగుండం నగరంలో ఘనంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం



గోదావరిఖని(ఆకాంక్ష) : సమిష్టి కృషితోనే స్వచ్ఛత సాధ్యమని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. గోదావరి నది పుష్కరఘాట్ వద్ద గురువారం స్వచ్ఛతా హీ సేవలో భాగంగా నిర్వహించిన "ఏక్ దిన్ %-% ఏక్ ఘంటా %-% ఏక్ సాత్: నేషన్‌వైడ్ వాలంటరీ శ్రమధాన్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది కలిసి సమగ్ర పరిశుభ్రతా డ్రైవ్ చేపట్టారు. నది ఒడ్డున పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్తను ఏరిపారేసి పుష్కరఘాట్ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడిన డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రతా క్రమశిక్షణ సంస్కృతిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం మైలురాయి అవుతుందని అన్నారు. ఈ శ్రమధాన్ సమిష్టి కృషి శక్తికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఉమా మహేశ్వర్ రావు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా సీఓలు ఊర్మిళ, శ్వేత, ప్రియదర్శిని, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, ఎకో వారియర్స్ ప్రతినిధులు శివకృష్ణ, కరుణాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలోని బార్‌లో దారుణ హత్య

జగిత్యాల, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : జగిత్యాల పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి బార్‌లో దారుణం చోటు చేసుకుంది. బార్‌లో పని చేసే వెయిటర్‌ను అదే బార్‌లోని చెఫ్ బీరు సీసాతో తలపై కొట్టి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల సమాచారం ప్రకారం జగిత్యాల పట్టణంలోని స్వప్న బార్‌లో నేపాల్‌కు చెందిన చెఫ్ చరణ్‌దీప్ సింగ్ (35) కిచెన్ సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. ఆ సమయంలో అక్కడే పని చేస్తున్న వెయిటర్ శ్రీనివాస్ (44) మధ్యవర్తిత్వం చేస్తూ గొడవను ఆపేందుకు ప్రయత్నించాడు. అయితే సర్దిచెప్పే క్రమంలోనే చరణ్‌దీప్ సింగ్‌తో శ్రీనివాస్‌కు కూడా మాటా మాటా పెరిగింది. కోపం అదుపు చేయలేకపోయిన చెఫ్ బీరు సీసా పట్టుకొని శ్రీనివాస్ తలపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనకు సంబంధించి సహచరులు పోలీసులకు సమాచారం అందించగా, వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్య ఘటనతో బార్ పరిసర ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పొత్కపల్లి ఎస్సై



ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మానేరు నది పరివాహక గ్రామాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ విజ్ఞప్తి చేశారు. మానేరు పరివాహక ప్రాంత గ్రామాలైన గుంపుల, ఇందుర్తి, బాయమ్మపల్లి, రూప్‌నారాయణపేట, పొత్కపల్లి, మడక, కనగర్తి, కేశవాపూర్, గుండ్లపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, కూలీలు, పశువుల కాపరులు, చేపల వేటగాళ్లు, భక్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ నదిని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న వంతెనలు, కల్వర్టులు, రహదారుల మీదుగా ప్రయాణించవద్దని, జలాశయాలు, చెరువులు, కుంటలు మరియు వాటర్‌ఫాల్స్ ప్రాంతాలకు వెళ్లరాదని సూచించారు. అలాగే శిధిల స్థితిలో ఉన్న ఇండ్లలో నివసించకూడదని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్లను తాకరాదని, రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చేపల వేటకు గ్రామాల ప్రజలు వెళ్ళవద్దని కూడా ఎస్సై స్పష్టంగా తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, వరద ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించి వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ విభాగం అన్ని రకాల చర్యలు చేపడుతుందని, అందుకు ప్రజలు సహకరించాలని ఎస్సై దీకొండ రమేష్ పిలుపునిచ్చారు.

# యాదగిరిగుట్టలో ముగ్గురు బాలికలపై ఘోర అత్యాచారం

## - నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : అల్వాల్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలను విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి వారిపై ఘోర అత్యాచారం చేసిన కేసు వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం, సెప్టెంబర్ 20న పాఠశాలలో బతుకమ్మ వేడుకలు జరిగాయని, తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు తల్లిదండ్రులకి చెప్పి బయటకు వెళ్లారు. తార్నాక ప్రాంతానికి చెందిన గండికోట మధు (19), జిహెచ్‌ఎంసి ఒప్పంద కార్మికుడుగా పనిచేస్తూ, బాలికలతో పరిచయం ఏర్పరిచాడు. మధు మాయ మాటలు చెప్పి బాలికలను హోటల్‌కు తీసుకెళ్ళి తన స్నేహితులు అరవింద్ (22) మరియు ఈసం నీరజ్ (21) ను పరిచయం చేసి, అందరూ కలిసి భోజనం చేసుకున్నారు. తరువాత వారిని యాదగిరిగుట్టకు విహారయాత్రకు తీసుకెళ్ళి, అక్కడ మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి బాలికలపై అత్యాచారం చేశారు. ఈ ఘటన తర్వాత బాలికలను తార్నాకలో వదిలిపెట్టారు. తమపై జరిగిన ఘటనా వివరాలు తల్లిదండ్రులకు తెలిపిన తర్వాత, వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో, పాక్సో చట్టం కింద కేసు నమోదు చేయబడింది. ఘటనలో పాలుపంచుకున్న ముగ్గురితో పాటు రూమ్ అద్దెకు ఇచ్చిన సోమేశ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు కేసుపై మరింత విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



# రామగుండం అభివృద్ధిపై ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సమీక్ష

గోదావరిఖని, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్%ం%బీ, మున్సిపల్ శాఖల అధికారులు, డీఈలు, ఏఈలు పాల్గొని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి కావాలని సూచించారు. ప్రజలకు తక్షణ అవసరమైన మౌలిక వసతుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ముఖ్యంగా రహదారుల మరమ్మతులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా వంటి సమస్యలను సమగ్రంగా సమీక్షించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని హెచ్చరిస్తూ, ప్రజలకు సకాలంలో సదుపాయాలు అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

## - రోజుకు 20 వేల టన్నుల బొగ్గు నష్టం

గోదావరిఖని (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా పరిధిలోని రామగిరి సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో ఎడతెరిపి లేని వర్షం బొగ్గు ఉత్పత్తిని దెబ్బతీసింది. ముఖ్యంగా ఆర్జీ-3 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల గనుల్లో వర్షపు నీరు చేరడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. వివరాల్లోకి వెళ్తే, ఆర్జీ-3లోని ఓసీపీ-1, ఓసీపీ-2 గనుల్లో భారీ ఎక్స్‌కవేటర్లు, డంపర్లు ఎక్కడైతే పని చేస్తుండేవో అక్కడే నిలిచిపోయాయి. నీటిమునిగిన గనుల్లో యంత్రాలను కదల్చడం సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. దీంతో రోజుకు సుమారు 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ఆగిపోతోందని అధికారులు తెలిపారు. వర్షం మరికొన్ని రోజులు కొనసాగితే ఉత్పత్తి పూర్తిగా స్తంభించే అవకాశముందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సింగరేణి ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షించి, గనులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచనలు ఇచ్చారు. వర్షం కారణంగా యంత్రాలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఇక వాతావరణ శాఖ హెచ్చరిక ప్రకారం, రాబోయే 24 గంటల్లో ఈ ప్రాంతంలో మధ్యస్థ నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో సింగరేణి ఉత్పత్తి పునరుద్ధరణపై ఇంకా అనిశ్చితి నెలకొంది.

# విజయవాడలో అర్ధరాత్రి దారుణం

## - నడిరోడ్డుపై మహిళపై అత్యాచారం, పరారీలో నిందితుడు

విజయవాడ, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. బుధవారం అర్ధరాత్రి పంజాసెంటర్ పరిధిలోని నడిరోడ్డుపై మతిస్థిమితం లేని మహిళపై ఒక వ్యక్తి అత్యాచారం చేయడం ఘటనగా నమోదు అయింది. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈ ఘటన సెప్టెంబర్ 21న చోటుచేసుకుంది. సీసీ కెమెరాల ద్వారా ఇది రికార్డు కావడంతో దర్యాప్తు దారుణం బయటకు వచ్చింది. పోలీసులు తెలిపినట్లయితే, అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు చంటి (వయసు 40) అని గుర్తించారు. అత్యాచారానికి ఒడిగట్టిన తర్వాత, నిందితుడు బాధితురాలిని చిట్టినగర్ సొరంగం వద్ద వదిలివేసి పారిపోయాడు. స్థానిక పోలీసులు బాధితురాలిని గుర్తించి సమీప ఆస్పత్రిలో చేర్చారు. చంటి పరారీలో ఉండడంతో, పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# అంగన్వాడీల ఛలో సెక్రటేరియట్..

## - ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలంటూ ఆందోళన





హైదరాబాద్, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వర్గాలంతా ఒక్కొక్కరుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు స్వరం వినిపిస్తున్న తరుణంలో, గురువారం అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు భారీ స్థాయిలో "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మహిళలు ఉచిత బస్సుల సౌకర్యాన్ని వినియోగించుకొని రాజధానికి తరలివచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సెక్రటేరియట్ పరిసరాలు నినాదాలతో మార్మోగాయి.ప్రభుత్వం తక్షణమే వేతనాల పెంపు, రిటైర్మెంట్ ప్రయోజనాలు, వైద్య సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. "మేము రాష్ట్రంలో పోషకాహార కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామే తప్ప గౌరవం మాత్రం మాకు దక్కడం లేదు. మా సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని సంఘ నేతలు స్పష్టంచేశారు.ప్రధానంగా ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. "నమ్మకం వమ్మయితే, హామీ అమలు కాని పక్షంలో మేము మౌనంగా ఉండబోము. ఇది కేవలం ప్రారంభమే" అని హెచ్చరించారు.ఛలో సెక్రటేరియట్ కారణంగా ట్రాఫిక్ విపరీతంగా ప్రభావితమైంది. సెక్రటేరియట్ పరిసరాల్లో పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. మహిళా నిరసనకారుల నియంత్రణకు ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుళ్లను మోహరించారు. కొన్ని చోట్ల చిన్నపాటి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. అంగన్వాడీల పోరాటం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచింది. హామీల అమలుపై స్పష్టత ఇవ్వకపోతే, నిరసనలు మరింత కఠినతరం చేస్తామంటూ వారు హెచ్చరించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో 15% వాటా కల్పించాలంటూ ధర్నా



మణుగూరు, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల శ్రమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మణుగూరు జీఎం కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు "కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించాలి %-% లాభాల్లో వాటా ఇవ్వాలి" అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ అనుబంధ గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.డి. సీతారామయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, "సింగరేణి లాభాల్లో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కూడా ఉంది. కానీ వారిని విస్మరించడం అన్యాయం. గతేడాది ఐదువేల రూపాయలు ప్రకటించగా, ఈసారి కేవలం ఐదు వందల రూపాయలు మాత్రమే పెంచి మొత్తం ఐదు వేల ఐదు వందలకు పరిమితం చేయడం దారుణం. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందించి కాంట్రాక్ట్ కార్మికులు, ఓబీ వర్కర్లు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, వాహన డ్రైవర్లకు కనీసం 15% లాభాల వాటా కల్పించాలి" అని డిమాండ్ చేశారు.అలాగే కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేస్తున్నా, సింగరేణిలో మాత్రం అవి అమలు కాకపోవడం బాధాకరమన్నారు. కార్మికుల శ్రమను విస్మరించడం వల్ల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల లాభాల వాటా కోసం పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్.డి. నాసర్ పాషా, ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా అధ్యక్షుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షుడు అంగోత్ మంగీలాల్, కార్మికులు వెంకటేశ్వర్లు, ప్రదీప్, నివాస్, దయాకర్, ప్రవీణ్, విజయ్, శ్రీకాంత్, సారయ్య, ఇజ్రాయిల్, కరంచంద్, రామారావు, రాజు, పద్మ, పెద ఎల్లమ్మ, నాగమణి, రమాదేవి, చిన్న ఎల్లమ్మ, ఫాతిమా, రమణ, సోని, రమ, సత్యవతి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో టీబీ చాంపియన్స్ శిక్షణ కార్యక్రమం...

## - ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి ప్రయత్నాలు





మంథని, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం గద్దలపల్లి పిహెచ్సి లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 15 ఆమ్ సెంటర్లకు సంబంధించిన 30 మంది టీబీ ఛాంపియన్లకు శిక్షణ ఇచ్చారు.డాక్టర్ వాణిశ్రీ మరియు జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన శిక్షణలో, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ డిస్ట్రిక్ లీడ్ దేవోజు శ్రీనివాస్ పాల్గొని, పెద్దపల్లి జిల్లాలో క్షయ వ్యాధి కేసులు తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలు, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు వివరించారు.గతంలో టీబీ వ్యాధి నుంచి కోలుకుని ఆరోగ్యవంతులైన వ్యక్తులు "టీబీ ఛాంపియన్లు"గా గుర్తింపబడి, వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, పరీక్షలు, మరియు ట్రీట్మెంట్ పై ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. శిక్షణ అనంతరం వీరు తమ ఆమ్ (ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్) సెంటర్లలో, గ్రామసభలు, మహిళా సంఘాల సమావేశాలు, పాఠశాలలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలకు టిబీ అనుభవాన్ని వివరించి, వ్యాధి పరిష్కార మార్గాలను తెలియజేస్తారు.ఈ కార్యక్రమంలో మంథని డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ రవి, గద్దలపల్లి పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ సృజన్, ఎం.ఎల్.హెచ్.పీస్, హెల్త్ సూపర్వైజర్స్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా పెద్దపల్లి జిల్లాలో టీబీ కేసులపై నియంత్రణ సాధించడమే కాక, మరణాలను తగ్గించడంలో కూడా సానుకూల ప్రభావం చూపుతుందని వైద్య అధికారులు పేర్కొన్నారు.

# మెదక్ జిల్లా శివ్వంపేటలో పోక్సో కేసు నిందితుడికి 20ఏళ్ల జైలు శిక్ష

మెదక్,సెప్టెంబర్ 25(ఆకాంక్ష):మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో జరిగిన పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించబడింది. ఈ విషయాన్ని శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వివరాల్లోకి వెళ్తే... శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 238/2023 కింద నమోదు చేసిన కేసులో మండలంలోని చండి గ్రామానికి చెందిన యమ్ఛర్ల దుర్గయ్య (58) ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. అతనిపై నమోదైన అభియోగాలను మెదక్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు జడ్జి, ప్రధాన జిల్లా సెషన్స్ జడ్జి జి. నీలిమ విచారించి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 15 వేల జరిమానా విధించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా ఆధారాలను సమకూర్చిన శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి, తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, కోర్టు కానిస్టేబుల్స్ రవి, ఆనంద్, కృష్ణల కృషిని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ అభినందించారు.ఈ తీర్పు స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజలు న్యాయస్థానం ఇచ్చిన ఈ కఠిన తీర్పుతో బాలలపై జరుగుతున్న నేరాలకు తగిన శిక్ష దక్కుతుందనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

# సింగరేణి ఆస్పత్రిలో ఘనంగా అంతర్జాతీయ ఫార్మసిస్టు దినోత్సవ వేడుకలు




గోదావరిఖని, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : సింగరేణి ఏరియా హాస్పిటల్ రామగుండం ప్రాంగణంలో అంతర్జాతీయ ఫార్మసిస్టు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీఎంఓ డాక్టర్ బి. అంబిక గారు హాజరై, 29 మంది ఫార్మసిస్టులను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ అంబిక మాట్లాడుతూ ఫార్మసిస్టులు కేవలం మందులు పంపిణీ చేసే వారే కాకుండా రోగులకు సరైన ఔషధాలను అందించడంలో, వాటిని వాడే విధానం చెప్పడంలో, ఆరోగ్య సమస్యల నివారణకు సూచనలు ఇచ్చే విషయంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. హాస్పిటల్‌లో అవసరమయ్యే యంత్ర పరికరాలు, సర్జికల్ డిస్పోజబుల్స్, మందులను సకాలంలో సిద్ధం చేసి రోగులకు అందించడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ ఫార్మసిస్టు దినోత్సవాన్ని పండుగలా చేసుకోవాలని కూడా సూచించారు.ఫార్మసిస్టులు తమను ఘనంగా సన్మానించినందుకు డాక్టర్ బి. అంబిక మిగతా వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి, పాథాలజిస్టులు డాక్టర్ రమేష్, డాక్టర్ సతీష్, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అరవింద్, డాక్టర్ మురళీకృష్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్, వేముల అశోక్, మ్యాట్రన్ నిర్మల కుమారి, సుమంగళి, దారా సుశీల, అడప కుమారస్వామి, ఫార్మసిస్టులు పద్మలత, సరోజ, వెంకటేశ్వర్లు, రత్నమాల, శ్రీనివాస్, గౌరీ, విజయలక్ష్మి, లక్ష్మి, సంతోష్, ఫ్లారెన్స్‌తో పాటు మరికొంత మంది ఫార్మసిస్టులు, ఇన్‌చార్జి సిస్టర్స్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీర్ణ వ్యవస్థ మెరుగుకు ఎంతో మేలు స్వీట్ కార్న్

## - ఆరోగ్యంగా ఉంచుతుంది.. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది
## - డయాబెటిస్ ఉన్నవారు స్వీట్ కార్న్‌ను తినవచ్చు





హైదరాబాద్ సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : సాధారణ మొక్కజొన్న మనకు కేవలం సీజన్‌లోనే లభిస్తుంది. కానీ స్వీట్ కార్న్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. స్వీట్ కార్న్‌ను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. దీన్ని ఎక్కువగా ఉడకబెట్టి తింటారు. అందులో కాస్త ఉప్పు, కారం చల్లి తింటే వచ్చే మజాయే వేరుగా ఉంటుంది. కొందరు స్వీట్ కార్న్ గింజల్లో కాస్త నెయ్యి కలిపి కూడా తింటారు. ఇది కూడా ఎంతో టేస్టీగా ఉంటుంది. అయితే స్వీట్ కార్న్‌ను తినడం వల్ల మనకు

# చౌదరి దేవి లాల్ నిజమైన రైతు నాయకుడు...

## - హర్యానా మాజీ ఉపప్రధాని చౌదరి దేవి లాల్ జయంతి వేడుకలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత




హైదరాబాద్ (ఆకాంక్ష) : హర్యానా మాజీ ఉపప్రధాని చౌదరి దేవి లాల్ జయంతి వేడుకలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కవిత ప్రసంగాన్ని "జై తెలంగాణ, జై హర్యానా, జై భారత్" అంటూ ప్రారంభించి, చౌదరి దేవి లాల్ జీవితాన్ని, సానుకూల మార్గదర్శకత్వాన్ని ప్రసంశించారు.చౌదరి దేవి లాల్ నిజమైన రైతు నాయకుడు అని, రైతుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ప్రజల కోసం, ముఖ్యంగా అన్నదాతల కోసం జీవించిన నాయకుడని తెలిపారు.రైతు సమస్యలకు ఆయన చూపిన దార్శనికత, రుణాల మాఫీ, హక్కుల పరిరక్షణ వంటి కార్యక్రమాలు రైతులకు బలాన్ని, గౌరవాన్ని కలిగించాయని కవిత వివరించారు. ఈ సందర్భంలో రైతుల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని అంగీకరించి ఘన నివేదికలుగా గుర్తింపు పొందినట్లు తెలిపారు.వీటితో పాటు కవిత ప్రసంగం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ, హర్యానా రాష్ట్రాల ప్రజలు ఈ జయంతి కార్యక్రమానికి ఉత్సాహభరితంగా హాజరయ్యారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

## - 25 రోజుల్లో రూ. 7లక్షల ఎల్ ఓ సి

వనపర్తి,(ఆకాంక్ష న్యూస్): శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. గత నెల రోజుల క్రితం వనపర్తి పట్టణం రాయి గడ్డలోని నందమోని బాలరాజు కుమార్తె రేవతి వివాహానికి హాజరయ్యారు. ఈ సమయంలో పెళ్లి కుమార్తె రేవతి పుట్టుక నుంచి డెఫ్ ఫ్ అండ్ డెం బాధితురాలు అని తెలుసుకున్నా ఆయన మనస్సు చెల్లించిపోయింది. తాను మాట్లాడే మాటలు వినలేకపోయినా ఆ పెళ్లికూతురుకు తన వంతు సహాయంగా ఆమెకు కావలసిన మిషన్ను ఎంత విలువైన సరే ఇప్పిస్తానని మాట ఇచ్చారు. అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎమ్మెల్యే కేవలం నెల రోజుల్లో అత్యాధునిక "కాక్లేర్ ఇంప్లాంట్" మిషన్ కు సంబంధించి రూ. 7లక్షల విలువైన ఎల్ ఓ సి నీ మంజూరు చేయించారు.



## అకాల వర్షాలా రైతు ఐదు ఎకరాల వరి పంట నష్టం...



ఓదెల, సెప్టెంబర్ 25(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న నిరంతర వర్షాల కారణంగా ఓదెల మండలంలో బాయమ్మపల్లి గ్రామానికి చెందిన రైతు తెలుసూరి కుమార్ యొక్క వరి పంట పూర్తిగా నేలకొరిగింది. తన ఐదు ఎకరాల భూమిలో వరి సాగు కోసం కౌలు వ్యవస్థలో పెట్టుబడి పెంచిన కుమార్, ఇప్పుడు అకాల వర్షాల కారణంగా పంటను పూర్తిగా కోల్పోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. “తనకు వచ్చే పంటలు నేలపాలు అయ్యాయి. పెట్టుబడి వ్యయం ఎక్కువగా పెట్టాను. ఇప్పుడు పరిస్థితి అత్యంత కష్టతరమైనదిగా మారింది,” అని రైతు తెలిపారు. కుమార్ తన పరిస్థితిని పరిశీలించి, ప్రభుత్వ దృష్టికి తేల్చి, తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాంతీయ వ్యవసాయ అధికారులు సమస్యపై గణనీయమైన చర్యలు చేపట్టే అవకాశం ఉ న్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అకాల వర్షాలు రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

## దుర్గామాత ఉత్సవాలు పర్యావరణహితంగా నిర్వహించాలి

### - సదాశయ ఫౌండేషన్ సూచనలు



ఓదెల(ఆకాంక్ష) : సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి ఓదెల టీం ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలను పర్యావరణహితంగా జరుపుకోవాలని స్థానికులను సూచించారు. ఈ సందర్భంగా ఆయన వివరించారు, పండుగను ప్రకృతి, పర్యావరణం రక్షణ దృష్టితో, సర్వప్రాణి సంక్షేమాన్ని గమనిస్తూ జరుపుకోవాలని. భవాని మాత ఆశీస్సులు పొందటానికి పర్యావరణాన్ని కాపాడుతూ ఉత్సవాన్ని ఆనందంగా జరపాలి అని ఆయన అన్నారు. వారు ఈ ఉత్సవాల్లో పాటించాల్సిన ముఖ్య సూచనలను వెల్లడించారు: మట్టి విగ్రహాలను వాడి, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను మానవడంబీ పూజ సామాగ్రిలో స్టీల్, వెదురు బుట్టలు వాడి ప్లాస్టిక్ రహితంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంబీ అన్నదాన కార్యక్రమాల్లో ప్లాస్టిక్ గ్లాసులు, బాటిల్స్, ప్లాస్టిక్ కొటేడ్ విస్తార్లు వాడకపోవడం, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, మోతుగాకులు, అరటి బెరడు విస్తర్లు ఉపయోగించడం. అలాగే భక్తి గీతాలు, భజన్స్ పాడుతూ సినిమా పాటలు, ఇతర వినోదాత్మక పాటలను నిరాకరించాలి. నిమజ్జనం సమయంలో విద్యుత్ పట్ల జాగ్రత్తలు తీసుకోవడం, ధ్వని కాలుష్యాన్ని తగ్గించడం, బాణసంచాలు, చప్పులు పరిమితం చేయడం ద్వారా ఆరోగ్యాలను కాపాడుకోవాలి. ఈ నిబంధనలు పాటించిన ఓదెల మండప నిర్వాహకులకు పర్యావరణహిత దేవి పురస్కారాలు ఇవ్వబడతాయని భీష్మాచారి తెలిపారు. దుర్గామాత ఉత్సవాలను భక్తి, సురక్షితత, పర్యావరణ హితతతో జరపడానికి ఈ సూచనలు స్థానికులకు మార్గదర్శకంగా ఉన్నాయి.

## ప్రజల ఆరోగ్యం కోసం అందుబాటులోకి తెస్తున్న ఇండోర్ స్టేడియాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి,(ఆకాంక్ష న్యూస్): జిల్లా కేంద్రంలో ప్రజల ఆరోగ్యం కోసం అందుబాటులోకి తెస్తున్న ఇండోర్ స్టేడియాన్ని ప్రజలుసద్వినియోగించుకునేలా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి పట్టణంలో జిల్లా కలెక్టర్ నిధులతో ఇండోర్ స్టేడియంలో చేస్తున్న పునరుద్ధరణ పనులను గురువారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేడియంలో నూతన బ్యాడ్మింటన్ కోర్ట్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, జిమ్ గదుల్లో కల్పించిన సదుపాయాలను పరిశీలించి, ప్రజల వినియోగానికి అవసరమైన ఏర్పాట్లపై జిల్లా క్రీడల యువజన అధికారి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ కు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్థవంతంగా స్టేడియాన్ని ఉపయోగించుకునేలా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఇండోర్ స్టేడియం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు.

## కాన్పూర్‌లో భర్త చెవిని కొరికిన భార్య

### - హింసాత్మకంగా మారిన ఇంటి గొడవలు...



ఉత్తరప్రదేశ్(ఆకాంక్ష) : ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో సెప్టెంబర్ 22 రాత్రి ఇంట్లోని సాధారణ గొడవ తీవ్ర హింసగా మారింది. ఎనిమిదేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్న అమిత్ సోంకర్,సారిక దంపతుల మధ్య జరిగిన ఘటనా క్రమం స్థానికులను షాక్‌లోకి నెట్టింది. వివరాల్లోకి వెళితే, రాత్రి అమిత్ సోఫాపై నిద్రిస్తున్న సమయంలో, ఇంటిని శుభ్రం చేస్తున్న సారిక అతడిపై మానసికంగా మండిపడ్డారు. దీంతో ఇది ఘర్షణగా మారింది. ఆగ్రహంలో సారిక భర్తను కొట్టి ఎట్టకేలకు అతడి కుడి చెవిని కూడా బలంగా కొరకడం దారుణానికి నిదర్శనం నిలిచింది. అమిత్ వెంటనే ఆసుపత్రికి చేరి చెవికి కట్టుకట్టించి గాయాన్ని నిరోధించాడు. గాయం తరువాత, స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఆయన ఆరోపణ ప్రకారం, భార్య కత్తితో దాడి చేయడానికి కూడా ప్రయత్నించిందని తెలిపారు. మరో వైపు సారిక కూడా భర్తపై ఫిర్యాదు చేసింది. తనను పిడికేసినట్లు, హింస చేసినట్లు ఆరోపిస్తూ, ఆమెతో ఉండలేకపోతున్నానని పోలీసులకు తెలిపారు. పోలీసులు ఇద్దరు ఫిర్యాదుల ఆధారంగా వేరే వేరే కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఇది ఒక వైవాహిక విభేదం తీవ్ర హింసాకారిక దాడికి ఎలా దారితీస్తుందో ఉదాహరణగా నిలుస్తోంది. అదనంగా, ఈ దంపతుల విడాకుల కేసు కోర్టులో పెండింగ్‌లో ఉందని అధికారులు వెల్లడించారు. ఈ సంఘటనలోకి చూడగానే, వృద్ధి చెందిన వ్యక్తిగత విభేదాలు, ఆగ్రహాన్ని నియంత్రించకపోవడం, మరియు హింసకు తారుమారు అయ్యే పరిస్థితులు ఎటువంటి ప్రమాదానికి దారితీస్తాయో స్పష్టమవుతోంది.

## అధికార కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీకి ఎన్టీపీసీలో అడ్డుకట్ట

### - 35 ఏళ్ల తర్వాత బీఎంఎస్ రామగుండం ఎన్‌టీపీసీ ఎన్నికల్లో అనూహ్య విజయం



గోదావరిఖని(ఆకాంక్ష) : రామగుండం ఎన్‌టీపీసీ ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో సంచలనాత్మక పరిణామం చోటుచేసుకుంది. 35 ఏళ్ల తర్వాత బీఎంఎస్ అనూహ్యంగా విజయం సాధించి, గత ఆరు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీ పై ముప్పుపుంజల జల్లు వేసింది. ఈ ఎన్నికల్లో బీఎంఎస్ కు 102 ఓట్లు, ఐఎన్టీయూసీకు 94 ఓట్లు, సీఐటీయూకి కేవలం 12 ఓట్లు మాత్రమే లభించాయి. ఓట్ల తేడా చిన్నదైనప్పటికీ, ఈ ఫలితం రామగుండంలోని రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చినట్లు వర్ధిల్లింది. ఈ విజయానికి ముఖ్య కారణంగా, బీఎంఎస్ కు నాయకత్వం వహించిన వడ్డేపల్లి రామచందర్ దృష్టించవలసినది. గతంలో ఉద్యోగిగా పనిచేసి, ప్రస్తుతం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా కొనసాగుతున్న ఆయనకు రామగుండం ప్రాంతంపై పూర్తి పట్టు ఉంది. ఆయన ప్రత్యేకంగా ఎన్నికలను పర్యవేక్షిస్తూ, బీఎంఎస్ కు గెలుపు దిశగా ప్రయత్నాలు చేశారని ఉద్యోగ వర్గాలు తెలిపారు. ఇక అధికార ఐఎన్టీయూసీ తరఫున సీనియర్ నాయకుడు బాబర్ సలీం పాషా ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోరాడినప్పటికీ, వడ్డేపల్లి రామచందర్ మద్దతుతో బీఎంఎస్ ఉద్యోగులకు అనుకూల వాతావరణం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఒక దశలో పోరు బాబర్ వర్సెస్ వడ్డేపల్లి మధ్యే జరుగుతుండగా, ఫలితంగా బీఎంఎస్ కేవలం 8 ఓట్ల తేడాతో విజయం సాధించింది. రామగుండం %చీూజ% లో జూనియర్ కార్మికుల సమగ్ర మద్దతు బీఎంఎస్ వైపే కేంద్రీకృతమయ్యింది. ఈ ఎన్నిక ఫలితం ద్వారా, అధికార కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీపై ఉద్యోగుల ఆగ్రహం, పార్టీ వ్యతిరేక మైన భావన స్పష్టంగా వ్యక్తమైంది. వీటితో, 35 ఏళ్ల తర్వాత బీఎంఎస్ రామగుండం లో నూతన చరిత్రను సృష్టిస్తూ, ఉద్యోగుల మధ్య ఆధిక్యాన్ని నిలిపింది. ఇక భవిష్యత్తులో లోని రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠకరంగా మారే అవకాశం ఉంది.

## పార్వతీపురం మన్యం జిల్లా కస్తూర్బా విద్యాలయంలో నిర్లక్ష్యం.. విద్యార్థిని మృతి

పార్వతీపురం(ఆకాంక్ష) : పార్వతీపురం మన్యం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పాచిపెంట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో చదువుతున్న కీర్తన (17) అనే విద్యార్థిని అనారోగ్యంతో మృత్యువాతపడింది. గత నెల రోజులుగా రక్తహీనత, జ్వరం, పచ్చకామర్లతో బాధపడుతున్నప్పటికీ పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే, కీర్తన ఆరోగ్యం క్షీణిస్తున్న పరిస్థితిని గుర్తించిన తల్లిదండ్రులు ఆగస్ట్ 23న కేజీబీవీ హాస్టల్ నుంచి స్వగ్రామమైన మక్కువ మండలం నంద గ్రామానికి తీసుకెళ్లారు. ఆర్థికంగా బలహీన కుటుంబం కావడంతో స్థానిక ఆసుపత్రుల్లోనే చికిత్స అందించారు. సుమారు నెల రోజుల పాటు వైద్యం పొందినా పరిస్థితి మరింత విషమించడంతో ఆదివారం రాత్రి కీర్తన తుది శ్వాస విడిచింది. కూతురు మరణంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. “స్కూల్ సిబ్బంది కనీసం ఆరోగ్యంపై శ్రద్ధ చూపలేదు. కూలి చేసి సంపాదించిన డబ్బుతో చికిత్స చేయించాం. ఎంత కష్టపడ్డా మా కూతురు ప్రాణాలు నిలువలేకపోయింది” అని తల్లిదండ్రులు వాపోయారు. చదువులో రాణించాలని కలలుగన్న కీర్తన మరణంతో వారి ఆశలు ఆవిరయ్యాయి. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నా, హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఆరోగ్య సమస్యలు మరింత పెరుగుతున్నాయని మండిపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో తరచూ రక్తహీనత బారిన పడి విద్యార్థులు మృతి చెందుతున్నా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

హైదరాబాద్(ఆకాంక్ష) : సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కోనప్ప గారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ చేరిక సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి పాల్గొని కోనప్పను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నేతల మధ్య చర్చలు జరిగాయి. కోనప్ప తిరిగి బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ బలపాటుకు దోహదం చేస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సిర్పూర్ నియోజకవర్గంలో కోనప్పకు బలమైన రాజకీయ పునాది ఉందని, ఆయన తిరిగి చేరికతో పార్టీకి స్థానికంగా మరింత ఊపు వస్తుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కాగా, తనను మళ్లీ పార్టీలోకి ఆహ్వానించినందుకు కేటీఆర్‌కు, పార్టీ అగ్రనేతలకు ధన్యవాదాలు తెలుపుతూ కోనప్ప బీఆర్ఎస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని ప్రకటించారు.

## మంథనిలో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు



మంథని, సెప్టెంబర్ 25 (ఆకాంక్ష): సేవా పక్వాడ - 2025 కార్యక్రమాల్లో భాగంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని మంథని పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కన్వీనర్ నాంపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా భారతీయ జన సంఘ్ పార్టీ మాజీ అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర సిద్ధాంతకర్తగా నిలిచిన పండిట్ ఉపాధ్యాయ్ జీవితం, ఆయన ఏకాత్మ మానవతావాదం, ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెగ్డేవార్ చరిత్రపై స్మరణ చేశారు. నాయకులు ఆయన ఆలోచనలు సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తలు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ సిద్ధాంతాలను అనుసరించి ప్రజలకు సేవ చేయడమే నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్యప్రకాశ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్, కో%–%కన్వీనర్ బోయిని నారాయణ, సీనియర్ నాయకులు నార మల్ల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం,(ఆకాంక్ష న్యూస్) : ఖమ్మంజిల్లాలో అనారోగ్యం బారినపడ్డ బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గురువారం పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సుమారు 12 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు విడుదల కాగా వాటిని బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం నగర బీఆర్ఎస్ కార్పొరేటర్లు తోట రామారావు, తోటఉమా రాణి వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారులు పసుపులేటి నాసరయ్య, పగడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ అడవుల్లో పెద్దపులి సంచారం

## - రైతులు అప్రమత్తంగా ఉండాలి



మంచిర్యాల(ఆకాంక్ష) : కాసిపేట మండలంలో పెద్దపులి సంచారం కలకలం సృష్టిస్తోంది. కాసిపేట-బెల్లంపల్లి పరిధి మరియు ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలాల అడవుల్లో సంచరిస్తున్న ఈ పులి ఇటీవల కాలంలో దేవాపూర్, ధర్మారావుపేట అటవీ పరిధిలో మూడు ఆవులు, దూడలపై దాడులు చేసినట్లు వివరాలు వెల్లడయ్యాయి. పెద్దపులి ధర్మారావుపేట, దేవాపూర్, ఆరెడిపల్లి, వెంకటాపూర్, లక్ష్మీపూర్, బెల్లంపల్లి అటవీ ప్రాంతాలతో పాటు ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి, రెబ్బెన మధ్య కదలికలు చేస్తున్నట్లు అడవి అధికారులు గుర్తించారు.రైతులకు, పశువుల కాపర్లకు అధికారులు అప్రమత్తత చర్యలు సూచించారు. పంట పొలాల్లోకి వెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లడం, పశువులను అడవిలోకి ప్రవేశపెట్టకుండా బయట పెట్టడం, పులి సమాచారం వెంటనే ఫారెస్ట్ అధికారులకు అందించడం ముఖ్యమని సూచించారు.సమీప గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పశువులపై పులి దాడులు జరిగితే బాధిత రైతులకు నష్టపరిహారం అందిస్తామని తెలియజేశారు.పులి కదలికలను పరిశీలించడానికి ధర్మారావుపేట ఎఫ్ఎస్వో సత్యనారాయణ, ఎస్టీవో యుగేంధర్, ఎఫ్ బీవో భాస్కర్, ఎనిమల్ ట్రాకర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.రైతులు, గ్రామస్థులు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద పులి సంచారాలు గుర్తించిన వెంటనే సంబంధిత ఫారెస్ట్ అధికారులను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి లాభాల వాటాలో కార్మికులకు మోసం - ఏఐటీయూసీ ఆగ్రహం



ఖమ్మం (ఆకాంక్ష) : సింగరేణి వార్షిక లాభాల వాటా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కార్మికులను మోసం చేశాయని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తీవ్రంగా మండిపడింది. గురువారం పీవీకే%-%5లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ.. గడిచిన 2024%-%2025 ఆర్థిక సంవత్సరంలో సంస్థకు నికరంగా రూ. 6,400 కోట్ల లాభాలు వచ్చినప్పటికీ, అందులో రూ. 4 వేల కోట్లు సంస్థ అభివృద్ధి పేరుతో పక్కన పెట్టడం రాజకీయ కుట్ర కింద జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.లాభాల్లో మిగిలిన రూ. 2,360 కోట్లలో కార్మికులకు కేవలం రూ. 819 కోట్లు (34 శాతం) మాత్రమే వాటాగా కేటాయించారని తెలిపారు. గతేడాదితో పోల్చితే ఈసారి లాభాలు అధికంగా వచ్చినా కార్మికులకు ఇచ్చిన వాటా తగ్గించడం అన్యాయం అని అన్నారు. ఇది స్పష్టంగా ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కార్మికులను మోసం చేసినట్లేనని మండిపడ్డారు.కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం రూ. 10 వేలు ఇవ్వాల్సిన పరిస్థితుల్లో కేవలం రూ. 5,500 మాత్రమే ఇచ్చి అవమానపరిచారని విమర్శించారు. కార్మికులు పదేపదే కోరుతున్న ప్రధాన సమస్యలపై కూడా యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు. పేర్క్ పై ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించాలన్న డిమాండ్, ప్రతి కార్మికుడికి సొంతింటి కల నెరవేర్చేలా రూ. 20 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలన్న విన్నపాలు, మారుపేర్ల సమస్యను పరిష్కరించాలన్న విజ్ఞప్తులపై అనేకసార్లు మెమొరాండంలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆయన ధ్వజమెత్తారు.సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇలాగే కొనసాగితే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాలకు దిగుతామని మల్లికార్జున్‌రావు హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# నల్లధనం సంపాదించే మార్గాలకు స్వస్తిపలకాలి




పాల్వంచ, (ఆకాంక్ష న్యూస్): గుండెపోటు వచ్చిందని వైద్యులు అంటున్నారు క్రైస్తవు స్ట్రెస్టో కీనేష్ ఇంజక్షన్ ఇవ్వండి 9000 రూపాయలు ఇంజక్షన్ అసలు ధర 700 నుండి 900 కానీ ఎమ్మార్పీ 9000 రూపాయలు మీరు ఏం చేస్తారు టైఫాయిడ్ వచ్చింది వైద్యులు 14 మెనో సోప్ రాశారు హోల్సేల్ ధర 25 హాస్పిటల్ కెమిస్ట్ 53 రూపాయలు బిల్వేశారు మీరేం చేస్తారు కిడ్నీ ఫెయిల్యూర్ మూడు రోజులకు ఒకసారి దయాలసిస్ ఇంజక్షన్ ఎంఆర్పి 1800 హోల్సేల్ మార్కెట్ నుండి తీసుకోవాలని మీరు అనుకుంటారు కానీ ఇండియా మొత్తం వెతికిన నువ్వెక్కడ దొరకదు ఎందుకు కంపెనీ వైద్యులకు మాత్రమే సరఫరా చేస్తుంది ఇంజక్షన్ అసలు ధర 500 అయితే ఆసుపత్రిలో ఎమ్మార్పీ మెడికల్ షాప్ లో 1800 వసూలు చేస్తారు డాక్టర్ రాసిన యాంటీబయాటిక్ మందులు జనరిక్ ఉపయోగించారు ప్రిస్క్రిప్షన్ ప్రకారం హాస్పిటల్ మెడికల్ షాపుల్లో మాత్రమే తీసుకోవాలి అంటారు ఎమ్మార్పీకి హోల్ సేల్ కి సుమారు మూడు రెట్లు తేడా ఉంటుంది మీరేం చేస్తారు మార్కెట్లో అల్ట్రా సౌండ్ పరీక్ష 750 ఫార్మసీలో 240 చేస్తాడు అంటే డాక్టర్ కమిషన్ 3 అన్నమాట ఎమ్మారై డాక్టర్ కమిషన్ 2000 నుండి 3000 ఉంటుంది భారత దేశంలో డాక్టర్లు ఆస్పత్రులు విపరీతమైన భయంకరమైన దోపిడీ జరుగుతోంది లాభం నియంత్రించేంత బలంగా ఉంది అందులో డాక్టర్లు ఫార్మసిటికల్ కంపెనీలు ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నాయి . కాబట్టి ప్రభుత్వాలు వీటిని పట్టించుకోవడం లేదు ఆటో రిక్షా డ్రైవర్ 20 రూపాయలకు మించి అడిగితే గగ్గోలు పెడతారే వైద్యుల నిలువ దోపిడీపై ఎందుకు స్పందించాలి ఇది నిజమని మీకు అనిపిస్తే సామాన్యుల్లో అవగాహన పెంచడానికి మీ మద్దతు ఇవ్వండి అందరం బాగుండాలి అందులో మనం ఉండాలి కాబట్టి ప్రజలందరూ ఏకమై ప్రభుత్వాన్ని నిలదీయండి

# సింగరేణి మైన్ యాక్సిడెంట్ వారసులకు గ్రేడ్-3 క్లర్క్ ఉద్యోగాలు

## - డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యం, ఏఐటియుసి ప్రతినిధుల సంతకాలు

## - నాన్-టెక్నికల్ డిపెండెంట్లకు సూటబుల్ ఎంప్లాయిమెంట్ అమలు

## - సర్క్యులర్ జారీ కాగానే అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు



గోదావరిఖని (ఆకాంక్ష) : సింగరేణి గనిలో ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల వారసులకు గ్రేడ్-3 క్లర్క్ (మినిస్ట్రియల్ స్టాఫ్) ఉద్యోగాలు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ కీలక ఒప్పందానికి డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రతినిధులు సంతకాలు చేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, "హైదరాబాద్‌లోని రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం పూర్వకంగా పూర్తి చేయబడింది. సింగరేణిలో మైన్ యాక్సిడెంట్లలో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్‌లకు 2009 అగ్రిమెంట్ ప్రకారం టెక్నికల్ అర్హత కలిగినవారిని మాత్రమే సూపర్వైజర్ లేదా టెక్నీషియన్‌గా నియమించేవారు. కానీ నాన్-టెక్నికల్ డిగ్రీ కలిగిన ఉద్యోగులు ప్రమాదంలో చనిపోయినప్పుడు వారి పిల్లలకు సూటబుల్ ఉద్యోగం ఇవ్వడం జరగలేదు. ఈ సమస్యను గుర్తించి గుర్తింపు సంఘం, స్ట్రక్చరల్ కమిటీలో చర్చించి యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నాం" అని తెలిపారు. అయితే, ఈ ఒప్పందం ప్రకారం, ఈ మధ్యకాలంలో మైన్ యాక్సిడెంట్లలో చనిపోయిన ఉద్యోగుల వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వబడిందా అనే విషయానికి సంబంధించి, ఇప్పుడు అందరికీ గ్రేడ్-3 క్లర్క్ (మినిస్ట్రియల్ స్టాఫ్) ఉద్యోగం కల్పించబడనుంది. సర్క్యులర్ జారీ కాగానే అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చు. సింగరేణి ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రతి డిమాండ్‌ను గుర్తింపు సంఘం స్ట్రక్చరల్ కమిటీలలో చర్చించి యాజమాన్యానికి అందిస్తుంది. ఇప్పటికే కొన్ని ఒప్పందాలు అమలులోకి వచ్చినాయి, మరికొన్ని సర్క్యులర్‌లు రాబోతున్నాయి. కొత్త కమిటీ రిపోర్ట్ ప్రకారం డిమాండ్లు అమలు చేయడానికి యాజమాన్యం సిద్ధంగా ఉంది. అందువల్ల గని కార్మికులు గుర్తింపు సంఘంపై విశ్వాసం ఉంచాలి" అని అన్నారు.ఈ సమావేశంలో యాజమాన్య ప్రతినిధులతో పాటు ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీర భద్రం, ముస్కె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంథనిలో ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలు






మంథని, సెప్టెంబర్ 25 (ఆకాంక్ష): మంథని ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో వందేళ్ల స్థాపన ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ప్రాంగణంలో విజయదశమి సందర్భంగా ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంథని ఆర్డీవో శ్రీ కాదబోయిన సురేష్ మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ గత వందేళ్లుగా రాజ్యాంగ బద్ధంగా దేశ అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. దేశ అఖండత, వ్యక్తి నిర్మాణం, హిందుత్వ పరిరక్షణకు ఈ సంస్థ చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజలకు దగ్గరయ్యేలా దేశవ్యాప్తంగా విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్‌ను అందరూ స్వాగతించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ విభాగ్ భౌద్ధిక్ ప్రముఖ్ శ్రీ సామల కిరణ్ మాట్లాడుతూ, 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశవ్యాప్తంగా అనేక శాఖలతో పాటు విదేశాలలో కూడా దేశభక్తి, హిందుత్వ ఆధారిత కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. హిందువులలో ఐక్యతను శాఖల ద్వారా సంఘం పెంపొందిస్తోందని చెప్పారు.అలాగే హిందుత్వం జీవన విధానం మాత్రమే కాక, విశ్వశాంతికి ఆధారం అని,ప్రపంచంలోని అన్ని మతాలను సమన్వయం చేసే సనాతన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు ప్రతి హిందువు పంచ పరివర్తనలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వాధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆచరణలోకి రావాలని సూచించారు.ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని కండ కార్యవాహ గర్రెపెల్లి వెంకటేశ్వర్లు గారు సహా పలువురు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

వనపర్తి,(ఆకాంక్ష న్యూస్) :ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. గురువారం పానగల్ మండల కేంద్రం, మండల పరిధిలోని బూసిరెడ్డి పల్లి గ్రామాల్లో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పంచాయతీ కార్యదర్శులు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేస్తున్న తీరు ను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తు చేసుకున్న కుటుంబాల నుండి ఎల్ (1) కేటగిరిలో ఉన్న వారి వివరాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఆన్లైన్ లో డాటా పూర్తి చేయాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాల వివరాలు సేకరించి ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సర్వే లో పానగల్ మండలం చాలా వెనకబడి ఉందని వేగవంతం చేయాలని ఆదేశించారు. పానగల్ మండల కేంద్రంలో, బూసిరెడ్డి పల్లి గ్రామాల్లో పంచాయతి కార్యదర్శులు ఆన్లైన్ సర్వే చేయడాన్ని కలెక్టర్ పరిశీలించారు. బూసిరెడ్డి పల్లి పంచాయతి కార్యదర్శి కి సర్వే చేయడంపై సరైన అవగాహన లేకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సర్వే చేయడంలో అలసత్వం ప్రదర్శించిన కారణంతో ఆయనకు షోకాస్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఎంపిడీవోను ఆదేశించారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే పూర్తి చేసి జియో ట్యాగింగ్ చేయడానికి సెప్టెంబర్ 30 చివరి తేదీగా ప్రకటించడం జరిగిందని, ఆ లోపు పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యం చేసే వాళ్ళపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి పంచాయతి కార్యదర్శి రోజుకు 30 ఇళ్లను సర్వే చేసి, జియో ట్యాగింగ్ చేయాలన్నారు. కావాలంటే జీ పీ ఓ లను అదనంగా కేటాయించి సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పానగల్ మండల కేంద్రంలో అలివేలమ్మ అనే ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఇంటి నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం కోసం ఇసుకకు అదనంగా డబ్బులు తీసుకుంటున్నారని లబ్ధిదారులు చెప్పగా, తహసీల్దార్ పై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇసుక విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వారి నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. హౌసింగ్ డి ఈ విటోభా, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీ డి వో గోవింద రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## రాత్రిపూట ఈ లక్షణాలు కనబడితే..

## మీ కిడ్నీలు చాలా డేంజర్ లో ఉన్నట్లే!

ప్రస్తుతం మనదేశంలో చాలామంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. కిడ్నీ వ్యాధులతో మరణించే వాళ్ల సంఖ్య కూడా కొంతకాలంగా పెరుగుతుంది. ఓ రిపోర్ట్ ప్రకారం ప్రస్తుతం భారతదేశంలో 3 కోట్లమందికి పైనే దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారు. మన శరీరంలో రోజంతా విశ్రాంతి లేకుండా పనిచేయగల అవయవాల్లో కిడ్నీలు కూడా మెయిన్. ముఖ్యమైన విధులను నిర్వర్తించే కిడ్నీలకు ఏదైనా సమస్య ఉంటే అది కొన్ని లక్షణాల గురించి మనకు తెలియజేస్తుంది. ఆ లక్షణాలు మనం ప్రతిరోజూ ఎదుర్కొనే సాధారణ ఆరోగ్య సమస్యల మాదిరిగానే ఉ ండటం వల్ల చాలా మంది ఈ లక్షణాలను లైట్ తీసుకుంటారు. కిడ్నీ సమస్యలను ముందుగానే గుర్తించి ట్రీట్మెంట్ చేయించడం వాటిని పూర్తిగా నయం చేయవచ్చు. తరచుగా మూత్రపిండాలలో సమస్య ఉ ంటే దాని లక్షణాలు రాత్రిపూట ఎక్కువగా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మీ కిడ్నీలు తీవ్రమైన ప్రమాదంలో ఉన్నాయని సూచించే కొన్ని హెచ్చరిక సంకేతాలను ఇక్కడ చూడండి.

రాత్రిపూట ఇలా కనబడితే కిడ్నీ వ్యాధి సంకేతమే వాపు మూత్రపిండాల పనితీరు తగ్గినప్పుడు శరీరంలో సోడియం పరిమాణం పెరుగుతుంది..ఫలితంగా పాదాలు, చీలమండలు వంటి ప్రాంతాలలో వాపు వస్తుంది. అంతేకాకుండా ఈ వాపు రాత్రిపూట ఎక్కువగా కనిపిస్తుంది. రాత్రిపూట రక్తపోటు ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి రాత్రిపూట అధిక రక్తపోటును అనుభవిస్తే వారి మూత్రపిండాలు దెబ్బతిన్నాయని అర్థం. కాబట్టి మీరు అకస్మాత్తుగా రాత్రిపూట అసాధారణ రక్తపోటు స్థాయిలను ఎదుర్కొంటే వెంటనే హాస్పిటల్ కి వెళ్లి చూయించుకోవాలి.

కండరాల తిమ్మిరి శరీరంలో కాల్షియం తక్కువగా ఉండి భాస్వరం ఎక్కువగా ఉంట, రాత్రిపూట తీవ్రమైన కండరాల తిమ్మిరికి దారితీయవచ్చు. ఇటువంటి కండరాల తిమ్మిరి మూత్రపిండాల వ్యాధికి ఒక సాధారణ లక్షణం కావచ్చు. కాబట్టి ఈ సమస్యతో బాధపడేవారు వెంటనే డాక్టర్ ని సంప్రదించి వారి సూచనల మేరకు తగిన టెస్ట్ లు చేయించుకోవడం ఉత్తమం.

రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జన చేయడం రాత్రిపూట తరచుగా మూత్రం పోయాల్సి వస్తుంటే చాలామంది దీనిని డయాబెటిస్ సంకేతంగా భావిస్తారు. కానీ ఇలా మూత్ర విసర్జన చేయడం మీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడం లేదని సంకేతం కూడా అవొచ్చు. వాస్తవానికి రాత్రిపూట ఎక్కువ మూత్రం విసర్జించడం మూత్రపిండాల వ్యాధికి తొలి సంకేతం. నిద్ర పట్టకపోవడం మీకు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉంటే అది రాత్రిపూట నిద్రపోవడం కష్టతరం చేస్తుంది. మీకు కాళ్ళ తిమ్మిరి, దురద ఉంటుంది.దీని ఫలితంగా నిద్రలేమి వస్తుంది. చివరి దశ మూత్రపిండ వ్యాధి ఉన్న రోగులలో 80 శాతం వరకు నిద్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

స్లీప్ అప్నియా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నవారిలో స్లీప్ అప్నియా ఎక్కువగా కనిపిస్తుంది. స్లీప్ అప్నియా అనేది నిద్రలో వాయుమార్గం పాక్షికంగా లేదా పూర్తిగా అడ్డుకోవడం పదే పదే సంభవించడం ద్వారా వర్గీకరించబడుతుంది. ఈ సందర్భంలో ఆక్సిజన్ స్థాయి తగ్గుతుంది.. ఫలితంగా నిద్ర ప్రభావితమవుతుంది. దురద ఎవరైనా రాత్రిళ్లు అధికంగా దురదను అనుభవిస్తే అది కూడా కిడ్నీ వ్యాధి సంకేతమే. ఎందుకంటే మూత్రపిండాల పనితీరు దెబ్బతింటే రక్తంలో విషపదార్థాలు పేరుకుపోయి అలాంటి దురదలు రావచ్చు. ఈ దురద రాత్రిపూట తీవ్రంగా ఉంటుంది, నిద్రను ప్రభావితం చేస్తుంది.

## ఈ బజ్జీలు తింటే, మిర్చి బజ్జీలను మర్చిపోతారు





చేపల్లో చాలా రకాల చేపలు ఉన్నాయి. కొన్ని రకాల చేపలతో పులుసు, మరికొన్ని రకాల చేపలతో ఫ్రై చేసుకొని తింటారు. మరికొన్ని చేపలతో బిర్యానీ కూడా చేసుకొని తింటారు. అయితే చేపల్లో ఓ ప్రత్యేక రకమైన చేపలు ఉన్నాయి. ఏవ్ బొమ్మిడాయిలు. ఇవి చూడడానికి పాముల మాదిరిగా ఉంటాయి. కానీ వీటి రుచి అద్భుతంగా ఉంటుంది. వీటితో ఎక్కువగా పులుసు చేసుకొని తింటారు. కానీ మీరెప్పుడైనా బొమ్మిడాయిల బజ్జీలు తిన్నారా? అబ్బాబ్బా దీని రుచి మాత్రం మీరు ఊహించని విధంగా ఉ ంటుంది. ఒక్క ముక్క కూడా వదలకుండా మొత్తం లాగించేస్తారు అంతే. అయితే ఈ బొమ్మిడాయిలతో బజ్జిలు ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఇక్కడ తెలుసుకుందాం.

బొమ్మిడాయిల బజ్జీలు తయారీకి కావాల్సిన పదార్థాలు
బొమ్మిడాయిలు – 5 కారం పసుపు ఉప్పు శెనగ పొడి జీలకర్ర నీరు నూనె కొత్తిమీర చాట్ మసాలా ఒక నిమ్మకాయ

బొమ్మిడాయిల బజ్జిలు తయారీ విధానం ముందుగా తీసుకున్న బొమ్మయిడాయిలను ఉప్పు వేసి శుభ్రంగా కడుక్కోవాలి. వాటి పొట్ట చీల్చి.. అందులోని చెడు పదార్థాలన్నిటినీ తీసుకొని మరోసారి ఉప్పు వేసుకొని కడుక్కొని పక్కన పెట్టుకోవాలి ఇప్పుడు బొమ్మిడాయిలను ఒక ప్లేట్‌లో తీసుకొని.. వాటిపై ఒక చెంచా కారం, అర చెంచా పసుపు, కొంచెం ఉప్పు, అర బద్ద నిమ్మకాయ రసం పిండుకొని బాగా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఇంకో ప్లేట్ తీసుకొని.. అందులో శెనగ పిండి వేసుకోవాలి. దానిపై కారం, జీలకర్ర, ఉప్పు, సోడా ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. అందులోని కొద్దిగా నీరు కలుపుకొని మరీ లూజ్ కాకుండా, మరీ గట్టిగా కాకుండా పిండిని కలుపుకోవాలి.ఇప్పుడు ఒక కడాయి తీసుకొని అందులో బజ్జీలు ఫ్రై చేసుకోవడానికి కావాల్సిన నూనె పోసుకోవాలి. నూనె బాగా వేడయ్యాక.. శెనగ పిండిలో ముందుగా మ్యారినేట్ చేసి పెట్టుకున్న బొమ్మిడాయిలను ముంచి నూనెలో వేసుకోవాలి. అవి బాగా ఫ్రై అయ్యాక తీసుకోవాలి. అలా అన్ని బొమ్మిడాయిలను బజ్జీలుగా వేసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు వాటిపై సన్నగా తురుముకున్న కొత్తిమీరతో పాటు కొంచెం చాట్ మసాలా కూడా వేసుకొని ఓసారి కలుపుకొని, మిగిలిన అరబద్ద నిమ్మరసం పిండుకొని తినేయడమే. రుచి మాత్రం వేరే లెవెల్‌లో ఉంటుంది. మీరూ ఓసారి ట్రై చేయండి.

## సమ్మర్ స్పెషల్..ఇంట్లోనే రోజ్ మిల్క్



ప్రస్తుతం ఉదయం నుంచే భానుడి భగభగలు మొదలవుతున్నాయి. సమ్మర్ లో చాలామంది ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు చల్లగా ఏదైనా కూల్ డ్రింక్ ని తాగుతుంటారు. అయితే రోజ్ మిల్క్..సమ్మర్ లో తాగడానికి బెస్ట్ డ్రింక్. మిట్టమధ్యాహ్నం ఓ పక్క ఎర్రటి ఎండ..మరోపక్క చల్లటి రోజ్ మిల్క్ తాగుతుంటే ఈ జీవితానికి ఇంతకుమించి ఏం కావాలి అనిపిస్తుంది. చాలామంది సమ్మర్ లో షాపుల దగ్గరకు వెళ్లి రోజ్ మిల్క్ కొనుక్కొని తాగుతుంటారు. అయితే దీనిని ఇంట్లోనే చాలా ఈజీగా 5 నిమిషాల్లోనే తయారు చేసుకోవచ్చు. రోజ్ మిల్క్ తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

రోజ్ మిల్క్ తయారీకి కావాల్సిన పదార్థాలు –పాలు –సబ్జా గింజలు –రోజ్ వాటర్ –రోజ్ సిరప్ –ఐస్ క్యూబ్స్ –గులాబీ రేకులు –చక్కెర రోజ్ మిల్క్ తయారీ విధానం –ముందుగా అరలీటరు చిక్కటి పాలను కాచి చల్లార్చి ఫ్రిడ్జ్ లో పెట్టండి. –తర్వాత రెండు టేబుల్ స్పూన్ల సబ్జా గింజలు నానబెట్టండి. –కొద్దిసేపటి తర్వాత ఓ పెద్ద గ్లాస్ లేదా బెంబులో ఫిడ్జ్ లో పెట్టిన పాలను పోసి ఇందులో 1 టీస్పూన్ రోజ్ వాటర్, 2 టేబుల్ స్పూన్ల చక్కెర, పావు కప్పు రోజ్ సిరప్, నాలుగైదు ఐస్ క్యూబ్ లు,నాలుగైదు గులాబీ రేకులు, నానబెట్టిన సబ్జా గింజలు వేసి మూతపెట్టి 3 నిమిషాలు బాగా షేక్ చేయండి. –తర్వాత మూత తీస్తే క్రీమీగా రోజ్ మిల్క్ రెడీ. దీన్ని తాగితే అబ్బా ఏముంది అని తీరాల్సిందే.

## ఉదయాన్నే ఈ టిఫిన్ తింటే, లక్ష రూపాయల బ్రేక్‌ఫాస్ట్ కూడా దేనికీ పనికిరాదు



అన్నం వండుకునేటప్పుడు గంజి వస్తుందన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు కాలం మారిపోవడం వలన చాలా మంది కుక్కర్‌లోనే అన్నం వండేస్తుండడంతో గంజి ఎలా ఉంటుందో కూడా తెలియని పరిస్థితి ఉంది. తెలిసిన వ్యక్తులు గంజిని పారేస్తున్నారు. కానీ అందులో ఎన్నో రకాల పోషక విలువలు దాగి ఉన్నాయి. ఆ గంజితో ఉ దయాన్నే అన్నం తింటే లక్ష రూపాయల బ్రేక్ ఫాస్ట్ కూడా ఇవ్వని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇంతకీ దానిని ఎలా చేసుకోవాలనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

గంజితో అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు రెండు కప్పుల గంజి అన్నం రుచికి సరిపడా ఉప్పు ఒక ఉల్లిపాయ రెండు లేదా మూడు పచ్చిమిర్చితయారీ విధానం ఈ గంజి అన్నం తయారు చేయడం అనేది అత్యంత సులభమైన వంటకం. కేవలం చిప్స్ ప్యాకెట్ వలిచినంత సులభంగా దీనిని తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం.. ముందుగా అన్నంను వండుకోవాలి. గిన్నెలో లేదా కుక్కర్‌లో కొంచెం ఎక్కువ నీరు పోసుకొని వండుకోవాలి. అన్నం ఉడికిన తరువాత అందులోని నీరు గంజిగా మారుతుంది. ఆ గంజిని ఓ గిన్నెలోకి వంపుకోవాలి. దానిని పక్కన పెట్టుకొని కాసేపు అన్నాన్ని చల్లారనివ్వాలి. ఇప్పుడు ఆ గంజిలో మీకు కావాల్సినంత అన్నం వేసుకోవాలి. అయితే గంజి ఎక్కువగా, అన్నం కొంచెం తక్కువగా ఉన్నట్లు చూసుకోవాలి. అందులోనే రుచికి సరిపడా ఉప్పు కూడా వేసుకొని కలుపుకోవాలి. పచ్చి ఉల్లిపాయలను ముక్కలుగా కట్ చేసుకొని అందులో వేసుకోవాలి. అలాగే రెండు లేదా మూడు మిరపకాయలను సైతం కట్ చేసుకొని అందులో వేసుకొని ఓసారి కలుపుకుంటే అంతే.. గంజి అన్నం సిద్ధమైనట్లే. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది.

# పొలిటికల్ పవర్ సినిమా న్యూస్



# ప్రముఖ గాయనికి మూడో బిడ్డ.. పెళ్లిపై ప్రశ్నల వర్షం

ప్రముఖ గాయని మూడో బిడ్డకు జన్మనిచ్చారు. ఇప్పటికే ఇద్దరు మగపిల్లలకు మామ్ అయిన ఈ ప్రముఖ గాయని ఇప్పుడు పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం అభిమానుల్లో చర్చగా మారింది. మూడో బిడ్డ జననం సరే కానీ, సదరు గాయనికి పెళ్లయిందా? అంటూ ప్రశ్నించేవారే సోషల్ మీడియాల్లో ఎక్కువ. అయితే ఈ గాయని ఎవరో పరిచయం అవసరం లేదు. గత ఏడాది అంబానీ ఇంట పెళ్లిలో సందడి చేసిన పాప్ స్టార్ రిహాన్నే గురించే ఇదంతా. బిలియనీర్ అనంత అంబానీ- రాధికా మర్చంట్ పెళ్లి వేడుకలో కొన్ని నిమిషాల పాటు ప్రదర్శనకు గాను రిహానా దాదాపు 80కోట్లు అందుకుందని ప్రచారమైంది.మేటి ప్రతిభావని రిహన్న ఇప్పుడు ఒక శుభవార్తను మోసుకొచ్చింది. సదరు గాయని తన స్నేహితుడు రాకీతో చాలా కాలంగా ప్రేమలో ఉంది. ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇప్పుడు జన్మించిన ఆడబిడ్డకు రాకీ ఐరిష్ మేయర్స్ అని పేరు పెట్టారు. తల్లి బిడ్డకు సంబంధించిన మొదటి ఫోటో ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. సెప్టెంబర్ 13న తనకు బిడ్డ జన్మించిందని కూడా రిహానా వెల్లడించింది. తల్లి కూతుళ్ల మధ్య ఒక మధురమైన జ్ఞాపకాన్ని ఇలా అభిమానుల కోసం ఫోటో రూపంలో షేర్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. తన బిడ్డను రిహానా రెండు చేతులతో పొదివి పట్టుకుని మైమరిచిపోయి తథేకంగా చూస్తోంది. పింక్ దుపట్టాలో క్యూట్ కిడ్ ఎంతో ముచ్చటగా కనిపిస్తోంది. ఈ ఏడాది మెట్ గాలా



ఈవెంట్ లో తన బేబీ బంప్ లుక్ ని షేర్ చేసి తన గర్భధారణ గురించి రిహానా అధికారికంగా ప్రకటించింది. ఇలా ఒక బిడ్డకు జన్మనివ్వగానే, లిల్ రాకీ క్యూట్ అంటూ అభిమానులు ప్రశంసించారు. స్వాగతం యువరాణి అని ఒక అభిమాని వెల్ కం చెప్పారు. అయితే రిహానా- రాకీ జంట పెళ్లి గురించి పలువురు ప్రశ్నించారు. పిల్లలు సరే పెళ్లయిందా? అంటూ కొందరు ప్రశ్నించారు. రిహన్న- రాకీ ఇద్దరూ సుదీర్ఘ కాలంగా మంచి స్నేహితులు. 2021 నుంచి రాకీతో రిహానా ప్రేమలో ఉంది. ఈ ఐదేళ్లలో ఇద్దరు అబ్బాయిలకు తల్లిదండ్రులు అయ్యారు. మొదటి బిడ్డ 2022లో జన్మించగా, రియోట్ 2023లో జన్మించాడు. ఇప్పుడు ఆడపిల్లకు రిహానా తల్లయింది.

# కాంతారా చాప్టర్ 1లో ప్రభాస్ సర్ ప్రైజ్..?




రిషబ్ శెట్టి కాంతారా ప్రీక్వెల్ గా కాంతారా చాప్టర్ 1 వస్తుంది. ఈ సినిమాను భారీ బడ్జెట్ తో ఎంతో కష్టపడి రిషబ్ శెట్టి తెరకెక్కించారు. అక్టోబర్ 2 సరిగ్గా విజయదశమి రోజు ఈ సినిమా రిలీజ్ అవుతుంది. 3 ఏళ్ల క్రితం వచ్చిన కాంతారా సినిమాలో రిషబ్ శెట్టి తన నటనతో ఏకంగా బెస్ట్ యాక్టర్ గా నేషనల్ అవార్డ్ అందుకున్నాడు. ఐతే ఈ ప్రీక్వెల్ లో మరోసారి తన మార్క్ నటనతో అదరగొట్టేలా ఉన్నారు. కాంతారా చాప్టర్ 1 లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుంది. సినిమా ప్రీక్వెల్ కథ కాంతారా కన్నా భారీగా ఉండబోతుంది. ఇప్పటికే సినిమా ట్రైలర్ బజ్ క్రియేట్ చేసింది. ఐతే రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 లో ప్రభాస్ కూడా ఉంటాడట.

అదేంటి ప్రభాస్ సినిమాలో ఏదైనా క్యామియో చేశాడా లేదా వాయిస్ ఓవర్ ఏమైనా ఇచ్చాడా అంటే.. కాంతారా చాప్టర్ 1 లో ప్రభాస్ నటించలేదు.. వాయిస్ ఓవర్ ఇవ్వలేదు. ప్రభాస్ లేటెస్ట్ సినిమా రాజా సాబ్ ట్రైలర్ కాంతారా చాప్టర్ 1 తో వస్తుంది. అంటే దసరాకి ట్రైలర్ రిలీజ్ ప్లాన్ చేశారు మేకర్స్. ఈ క్రమంలో కాంతారా చాప్టర్ 1 ప్రదర్శించే అన్ని సెంటర్స్ లో రాజా సాబ్ ట్రైలర్ రిలీజ్ చేస్తున్నారు. సో కాంతారా 1 చూడాలని వెళ్లిన ఆడియన్స్ కి ప్రభాస్ రాజా సాబ్ ట్రైలర్ ట్రీట్ కూడా ఉండబోతుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ నటిస్తున్నారు. రాజా సాబ్ కి థమన్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ అయ్యేలా ఉంటుందని అంటున్నారు. సో కాంతారా ఫ్యాన్స్ కి ప్రభాస్ ట్రైలర్ కూడా సర్ ప్రైజ్ చేయబోతుంది. రాజా సాబ్ సినిమా 2026 జనవరి 9న రిలీజ్ లాక్ చేశారు. సంక్రాంతికి ఆల్రెడీ చిరంజీవి, రవితేజ, శర్వానంద్ సినిమాలు వస్తున్నాయి. వాటికి రాజా సాబ్ గట్టి పోటీ ఇచ్చేలా ఉంది. ఇక కాంతారా ఒక డివోషనల్ కథతో వస్తుంది. ఈ ప్రీక్వెల్ లో రిషబ్ శెట్టి ఇంకా డెప్త్ గా కథ కథనాలు చెప్పబోతున్నారని తెలుస్తుంది. కాంతారా లో కాదు ఈ సినిమాలో కొన్ని ఎపిసోడ్స్ అయితే ఆడియన్స్ మైండ్ లో గుర్తుండిపోయేలా చేస్తాయట. సినిమాకు అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ అని అంటున్నారు.

# ఆకట్టుకుంటున్న సమంత వాచ్.. ఖరీదు ఎంతో తెలుసా?



ప్రముఖ స్టార్ హీరోయిన్ సమంత ఒకప్పుడు టాలీవుడ్, కోలీవుడ్ లో పలువురు స్టార్ హీరోల సరసన నటించి, భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. కెరియర్ పీక్స్ లో ఉండగానే అక్కినేని నాగచైతన్యను వివాహం చేసుకొని.. పెళ్లైన నాలుగేళ్లకే విడాకులు తీసుకొని వేరుపడింది. అప్పటినుంచి నిత్యం ఏదో ఒక విషయంలో వార్తల్లో నిలుస్తున్న ఈమె.. మయోసైటిస్ వ్యాధి బారిన పడి ఎన్నో ఇబ్బందులు కూడా ఎదుర్కొంది . అలా ఒకవైపు భర్త దూరం అవ్వడం.. మరొకవైపు వ్యాధి తీవ్రతరం చేయడంతో జీవితంలో ఒక్కసారిగా నతమతమైపోయింది సమంత.. ఇప్పుడిప్పుడే అన్నింటి నుంచి కోలుకొని మళ్ళీ ఇండస్ట్రీలో బిజీ అయ్యే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస వెబ్ సిరీస్ లు ప్రకటిస్తూ బిజీగా మారిన ఈమె.. తెలుగులో 'మా ఇంటి బంగారం' అనే సినిమాని కూడా ప్రకటించింది. ఈ సినిమాకి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే సమంత 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' అనే నిర్మాణ సంస్థను స్థాపించి.. 'శుభం' అనే సినిమా తీసి సక్సెస్ అందుకోవడమే కాకుండా అందులో మాయా పాత్రలో నటించి ఆకట్టుకుంది. ఇలా ఒకవైపు సినిమాలు.. వెబ్ సిరీస్ లలో నటిస్తూ బిజీగా ఉన్న సమంత.. మరొకవైపు పలు ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. అందులో భాగంగానే నిత్యం పలు ఫోటోలు కూడా సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ఈమె.. తాజాగా షేర్ చేసిన ఫోటోలలో ఈమె ధరించిన వాచ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దీంతో సమంత పెట్టుకున్న వాచ్ ఏ కంపెనీకి చెందింది? దాని ధర ఎంత? అంటూ నెటిజన్లు గూగుల్ లో తెగ వెతికేస్తున్నారు. మరి సమంత పెట్టుకున్న వాచ్ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం. తాజాగా సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్. దీని ధర సుమారుగా 30 లక్షలకు పైగా ఉంటుందని సమాచారం. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్స్, అభిమానులందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇకపోతే సమంత ఇలాంటి లగ్జరీ వాచ్ లు ధరించడం ఇదేమి తొలిసారి కాదు.. గతంలో కూడా పలు స్టైలిష్ అలాగే లగ్జరీ వాచెస్ ను ధరించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ముఖ్యంగా గతంలో ఈమె ధరించిన బల్గారి సర్పెంటి వాచ్ ధర ఏకంగా 46 లక్షలకు పైమాటే. ఇలాంటి బ్రాండెడ్ మోడల్స్ , ఖరీదైన వాచ్లు ఈమె దగ్గర చాలానే ఉన్నాయని చెప్పవచ్చు. సమంత వ్యక్తిగత విషయానికి వస్తే.. ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో చట్టా పట్టాలేసుకొని తిరుగుతూ వార్తల్లో నిలుస్తోంది.

# దీప్ వీర్‌కి అసలేమైంది.. ఎందుకు ఇలా అవుతోంది?



బాలీవుడ్ అగ్ర కథానాయిక దీపిక పదుకొనే ఇటీవల ఊహించని పరిణామాల్ని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. రెండు భారీ చిత్రాల్లో అవకాశాలను కోల్పోవడం ఇటీవల చర్చనీయాంశమైంది. భారతదేశంలోనే బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ స్టార్‌గా వెలిగి పోతున్న ప్రభాస్ సరసన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాల్లో నటించే అవకాశం వచ్చినా, వాటిని కాలదన్నుకుంది. సందీప్ వంగా స్పిరిట్, నాగ్ అశ్విన్ కల్కి 2898 ఎడి సీక్వెల్ చిత్రాల నుంచి తొలగిస్తున్నట్టు మేకర్స్ ప్రకటించడం ఆశ్చర్యపరిచింది. కేవలం ఈ రెండు పెద్ద అవకాశాల రూపంలో దీపిక పదుకొనే దాదాపు 40 కోట్ల మేర పారితోషికాలను కోల్పోయింది. అదే సమయంలో భారీ కార్పొరేట్ బ్రాండ్లు దీపికను కాదని ఆలియా లాటి కథానాయికను వరిస్తుండడం షాకింగ్ గా మారింది. ప్రఖ్యాత గూచీ బ్రాండ్ కి ఒకప్పుడు దీపిక పదుకొనే ప్రచారకర్త. కానీ ఇటీవల ఆలియా భట్ ని సదరు బ్రాండ్ ప్రచార కర్తగా ఎంపిక చేసుకుంది. ఓవైపు దీపిక పరిస్థితి ఇలా ఉండగానే, మరోవైపు రణ్ వీర్ సింగ్ వరుసగా క్రేజీ చిత్రాలలో అవకాశాల్ని కోల్పోతున్నారు. శంకర్ దర్శకత్వంలో %-%అపరిచితుడు%-% రీమేక్ లో నటించాల్సి ఉన్నా ఫెయిలయ్యారు. ఆ ప్రాజెక్ట్ అనూహ్యంగా అటకెక్కింది. ఆ తర్వాత హనుమాన్ ఫేమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించనున్న బ్రహ్మ రక్షస్‌లో రణవీర్ సింగ్ నటించాల్సి ఉన్నా సృజనాత్మక విభేధాల కారణంగా సినిమా నుంచి తప్పుకున్నారని ప్రచారమైంది. ఆ తర్వాత కూడా రణ్ వీర్ నటించాల్సిన కొన్ని ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ఊహించని కారణాలతో ఆగిపోయాయి. ఇటీవల చాలాకాలంగా శక్తిమాన్ గా నటిస్తాడని ప్రచారమైంది. కానీ ఈ ప్రాజెక్ట్ అంతకంతకు టేకాఫ్ అవ్వడం ఆలస్యమైంది. ఇప్పుడు పూర్తిగా నిర్వీర్యమైందని ప్రచారం సాగుతోంది. దీనికి కారణం మాతృక ఫిలింమేకర్ ముఖేష్ ఖన్నా ఈ సినిమా రైట్స్ ని ఇతరులకు ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. ఒకవేళ శక్తిమాన్ గా నటిస్తే ఒక దక్షిణాది స్టార్ నటించే అవకాశం ఉందని కూడా అతడు రణ్ వీర్ సింగ్ ని అవమానించినట్టు కథనాలొచ్చాయి. శక్తిమాన్ రీమేక్ రైట్స్ కోసం రణ్ వీర్ సింగ్ ఎంతగా బతిమాలినా ముఖేష్ ఖన్నా అంగీకరించలేదని వార్తలు వచ్చాయి. దీనికి తోడు శక్తిమాన్ స్క్రిప్ట్ విషయంలో దర్శకుడు బాసిల్ జోసెఫ్ తో రణ్ వీర్ కి క్రియేటివ్ డిఫరెన్సెస్ తలెత్తాయన్న మరో పుకార్ కూడా వైరల్ గా మారుతోంది. కారణం ఏదైనా కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ కూడా లేనట్టేనని ప్రచారం సాగుతోంది. అయితే శక్తిమాన్ ప్రాజెక్ట్ ఉందా లేదా? అన్నదానిపై ఇంకా రణ్ వీర్ వైపు నుంచి స్పష్టత రాలేదు. ప్రస్తుతానికి రణ్ వీర్ హోప్స్ అన్నీ ధురంధర్ పైనే. ఈ సినిమాకి యూరి ఫేం ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తుండడంతో అంచనాలున్నాయి. అలాగే డాన్ ఫ్రాంఛైజీలో మూడో చిత్రం డాన్ 3లో నటించేందుకు రణ్ వీర్ సిద్ధమవుతున్నాడు. ఫర్హాన్ అక్తర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com